నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | ఏప్రిల్ 02 , 2024 | www.navatelangana.com

జాతీయ రహదారిపై పోలీసుల ముమ్మర తనిఖీలు



- 2.లక్షల నగదు స్వాధీనం

నవతెలంగాణ-కట్టంగూర్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జాతీయ రహదారిపై సోమవారం పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రెండు లక్షల నగదును స్వాధీన పరచుకున్నట్లు ఎస్సై ఎన్.శ్రీను తెలిపారు.జాతీయ రహదారిపై చేపట్టిన తనిఖీలో హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వెళ్తున్న ఏపీ 07 ఎ2 0007 నెంబర్ గల కారులో విజయవాడకు చెందిన కురుమంచి హనుమంతరావు చౌదరి సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రెండు లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి నగదును జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. తనిఖీలలో ఏఎస్ఐ అఫ్జల్ అలీ, సిబ్బంది రామలింగయ్య, సత్యనారాయణ, మల్లేష్, నరహరి, సైదులు ఉన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-మర్రిగూడ



దేశ రాజకీయ విలువలు భ్రష్టు పడుతున్న కాలంలో విలువలను కాపాడడానికి భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్ గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు, మహిళలకు, మేధావులకు,యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో సోమవారం నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు.అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలిసిన అభ్యర్థి ఎండీ జహంగీర్ అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, ఉప్పునూతల వెంకటయ్య, చెల్లం నరసింహ, ఆయిల్ కృష్ణయ్య పాల్గొన్నారు.



- జిల్లాలో కనిపించని కేంద్రాలు
- రూ.29కే సన్నబియ్యమంటూ కేంద్రం ప్రచారం
- ఇంకా విధి విధానాలు రాలేదంటున్న ఎఫ్‌సీఐ
- ఎదురుచూస్తున్న సామాన్య జనం

బియ్యం ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతుండడంతో పేద ప్రజల కోసం భారత్ రైస్ పేర కేంద్ర ప్రభుత్వం అందిస్తా మని ప్రకటించింది. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో అలాంటి భారత్ రైస్ విక్రయ కేంద్రాలు ఎక్కడా కనిపించడం లేదు. సన్నబియ్యం కిలో రూ.29కే అందిస్తామని చెప్పి 54 రోజులు కావొస్తున్నా ఆ బియ్యం కేంద్రాల జాడే ఇప్పటి వరకు లేదు. తక్కువ ధరకు సబ్సిడీ బియ్యం ఎప్పుడు వస్తాయా.. అని సామాన్యులు, నిరుపేదలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

భారత్ రైస్ ఎక్కడ..?

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కొద్ది నెలలుగా సన్నబియ్యానికి ధర పెరుగుతూ వస్తోంది. జిల్లాలో నీటి సమస్య తీవ్రతరం కావడంతో వరి విస్తీర్ణం తగ్గిపోయింది. దీంతో ముందే ఊహించిన వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేసి గోదాంలలో దాచుకున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద పండించిన సన్నధాన్యం ద్వారా తయారైన బియ్యాన్ని అత్యధికంగా హైదరాబాద్ మహానగరానికి సరఫరా చేసేవారు. అలాంటిది నాగార్జునసాగర్‌లో ఈ ఏడాది నీటి నిల్వలు తగ్గిపోవడంతో జిల్లాలో వరి విస్తీర్ణం బాగా తగ్గింది. ఫలితంగా బియ్యానికి సంక్షోభం ఏర్పడుతుండడంతో వ్యాపారులు సన్నధాన్యం కొనుగోలుకు పక్క రాష్ట్రాల వైపు ఖరీదులకు మొగ్గు చూపారు.

జిల్లాలో సన్నధాన్యానికి డిమాండ్ ఏర్పడడంతో బియ్యం ధరలు పెరిగి పోతున్నాయి. జైశ్రీరాం పాతవి క్వింటాకు రూ.7,200 వరకు పలుకుతుండగా, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ రకాలు రూ.6,200 వరకు విక్రయిస్తున్నారు.

భారత్ రైస్ పేరుతో...

ధరలు పెరుగుతుండడంతో సామాన్యులకు బియ్యం కొనుగోళ్లు పెద్ద సమస్యగా మారింది. పెరిగిన ధరలతో బియ్యం కొనుగోలు చేయలేక రేషన్ బియ్యం తినలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. సామాన్యుల బాధలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వారికి సన్నబియ్యం అందించాలన్న లక్ష్యంతో భారత్ రైస్ పేరిట కిలో రూ.29కే విక్రయించాలని నిర్ణయించింది. గత ఫిబ్రవరి 7న ఈ పథకం ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 5కిలోలు, 10 కిలోల సంచి పేరిట విక్రయించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. నాఫెడ్, కేంద్రీయ బండార్, ఎన్‌సీసీఎఫ్ కేంద్రాల్లో కొనుగోలు చేసుకోవచ్చని కేంద్రం ప్రచారం చేసింది. అయితే ఇప్పటి వరకు ఏ విక్రయ కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు చేయలేదు. కేంద్రం ప్రకటించి 54 రోజులు గడుస్తున్నప్పటికి జిల్లాలో భారత్ రైస్ పేరిట షాపులు ఎక్కడా కనిపించలేదు. ఇలాంటి బియ్యం అమ్మకాలపై జిల్లా సివిల్‌సప్లై అధికారులను వివరణ కోరగా రూ.29కే బియ్యం విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు తమకు అందలేదని, ఇప్పటి వరకు ఈ పథకం గురించి స్పష్టంగా తెలియదని చెబుతున్నారు. అలాగే ఎఫ్‌సీఐ ఉన్నతాధికారులను ప్రశ్నించగా త్వరలోనే బియ్యం కేంద్రాలు ప్రారంభమయ్యే అవకాశముందని, కేంద్రం నుంచి విధి విధానాలు, ఉత్తర్వులు తమ శాఖకు అందలేదని స్పష్టం చేశారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కూడా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఇది ఎన్నికల జిమ్మిక్కనే కావచ్చంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలు మాత్రం తక్కువ ధరకే సన్నబియ్యం వస్తుందనే ఆశతో కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభమవుతాయని ఎదురుచూస్తున్నారు.

అంతరించిపోతున్న కళలకు జీవం పోయాలి

- ఆర్డీఓశ్రీనివాస్
- జనాదరణ పొందుతున్న నందిని నాటకోత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అంతరించిపోతున్న కళలకు జీవం పోయాలని ఆర్డీఓ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించే నందిని నాటకోత్సవాల్లో భాగంగా మూడవరోజు సోమవారం ఆర్డీఓ జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్నట్లు ఈ నాటకోత్సవాలు ఉపయోగపడ్తాయన్నారు. ముఖ్యంగా ఈ పద్య, సాంఘిక నాటకాలు యువతలో చైతన్యం నింపే విధంగా ఉండాలన్నారు. రాబోవు తరం వారికి ఈ నాటకాలపై చక్కటి ఆసక్తిని పెంపొందించేలాగా మంచి కథ కథనాలతో జనం మధ్యకు తీసుకురావాలని వాటి ద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా తోడ్పడాలని కోరారు.ఉ.10 గంటలకు జేఎంజే నాట్యమండలి విజయవాడ వారిచే రక్తపాశం పద్య నాటకం, మ.2:30ని.లకు నాలోన నీవే సాంఘిక నాటిక శ్రీ కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారిచే ప్రదర్శింప చేశారు.సా.4 గం.లకు జీవనయానం సాంఘిక నాటిక జనచైతన్య ఒంగోలు వారిచే, సా.6గం.లకు నవజ్యోతి కళానిలయం జడ్చర్ల మహబూబ్‌గర్ జిల్లా వారిచే మైరావణ పద్య నాటకం వేశారు. ప్రదర్శన అనంతరం కళాకారులకు కమిటీ వారిచే ప్రశంసా పత్రాలు పారితోసకం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ గ్యార సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్ , దుర్గి శ్రీనివాస శర్మ రామలింగాచారి, యడ్ల వెంకటేశ్వర్లు, రాఘవయ్య, శ్రీనివాసరావు, సంస్కృత కళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్అడవిదేవుల పల్లి మండల అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి కూరకుల చిన రామయ్య రాజీనామా చేసినట్లు ప్రకటించారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మాజీ హోం మంత్రి మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డితో తనకు 40 సంవత్సరాల రాజకీయ అనుబంధం ఉన్నదని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు.రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రాష్ట్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం చేనేత వ్యతిరేక విధానాల వల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి చేనేత, పవర్ లూమ్ కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నారని వారిని వెంటనే ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు.సోమవారం చేనేత పవర్లూమ్ కార్మికులను ఆదుకోవాలని దొడ్డి కొమరయ్య భవన్‌లో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కి రాసిన బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సిరిసిల్ల లోని చేనేత, పవర్ లూమ్ కార్మికులకు బతుకమ్మ చీరల బకాయి డబ్బులు రూ.270 కోట్లు, యారన్ సబ్సిడీ బకాయి డబ్బులు రూ.18కోట్లు ఇవ్వాల్సి ఉంది గత రెండు నెలలుగా పెండింగ్ బకాయిలు చెల్లించి పని కల్పించాలని డిమాండ్‌చేశారు. యజమానులు పనులు బందు చేసి ఆందోళన నిర్వహిస్తున్నారని, దీనితో కార్మికులకు పనులు లేక ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో జరుగుతున్న చేనేత, పవర్ లూమ్ కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. చేనేత సహకార సంఘాల దగ్గర, మాస్టర్ వీవర్స్ దగ్గర సుమారు 100 కోట్ల విలువ కలిగిన వస్త్రాలు కొనుగోలు లేక నిలువలు పేరకపోయాయని వాటిని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, ఏలే శ్రీనివాస్, జిల్లా నాయకులు రాపోలు వెంకన్న, గడ్డం దశరథ ,ఏలే వెంకటేశం, జిల్లా దేవదానం, వాలుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమిపై బాధపడొద్దు

- కేసీఆర్ హయాంలో అన్నదాతలకు స్వర్ణ యుగం
- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలోకి రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్గొండ జిల్లా పార్టీ లో జోష్ నెలకొన్నది..ఓటమిపై బాధ పడొద్దు.. రెట్టింపు ఉత్సాహంతో పోరాటం చేద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాలకు సీఎం రేవంత్ ఆర్డర్ పత్రాలు ఇచ్చి గొప్పలకు పోతున్నాడని మండిపడ్డారు.ఉద్యోగాలు ఇచ్చి కూడా మనం ప్రచారం చేసుకోలేకపోయామని నిరుద్యోగులను,ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందిందని అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్ననీన్నాళ్ళు అన్నదాతలకు స్వర్ణయుగమైందని, నల్గొండలో చివరి భూములకు కూడా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్ దని తెలిపారు. ఇకనైనా పార్లమెంట్ ఎన్నికల్లో మనం చేసిన పనులను ప్రజలకు చెప్పుకుందామన్నారు. ఉమ్మడి నల్గొండలో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలకు ప్రజలు బోల్తా పడ్డారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని మళ్లీ ఊర్లల్లో బోర్లు బండ్ల మోతలు వినబడుతున్నాయని తెలిపారు. రైతుల రుణమాఫీ చేస్తాం అని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇవాళ బ్యాంక్ లు అన్నదాతలను బీడీస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారని కోమటిరెడ్డి అన్నదాతలను చెప్పుతో కొడతాం అనడం, ఉత్తమ్ రైతు బంధు దుబారా అనడం వారి మాటలకు పొంతనలేదని వారికి మతిభ్రమించిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్నదాతలు కాంగ్రెస్ వాళ్ళను చెప్పు లతో కొట్టి ఎంపీ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.రేవంత్‌కు నల్లగొండ, ఖమ్మం కాంగ్రెస్ నేతలతోనే డేంజర్ ఉందన్నారు. నీపార్టీలోనే ఎక్ నాథ్ షిండే లు వున్నారని ఇప్పటికైనా రేవంత్ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు నెరవేర్చే దాకా వదలం, పోరాటం చేస్తామని హెచ్చరించారు. కేసులు తప్పించుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల తర్వాత బీజేపీ లో చేరుతాడని తెలిపారు.

మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని అన్నదాతలు చస్తున్నా పట్టింపు లేదని పేర్కొన్నారు.అక్రమ కేసులు పెట్టుడే కాంగ్రెస్‌కు అలవాటు అయిందన్నారు. కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ దొంగలు ఫోన్ ట్యాపింగ్ అంటూ నానా యాగీ చేస్తున్నారని ఒక్కటి కూడా నిజం కాదన్నారు. బదనామ్ చేసుడే కాంగ్రెస్ నైజం అన్నారు. కేసీఆర్ పై అక్కసు వెళ్లగక్కుతున్నారని కాంగ్రెస్ వాళ్ళను ఎక్కడ తిరగనియ్యమని తెలిపారు. పనికిరాని చెత్తలు ఇప్పుడు పార్టీ నుండి బయటకు పోతున్నారని ఎవ్వరు పార్టీ మారినా నష్టం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులకు డ్యామ్ పైకి పొయ్యే దమ్ము లేదని రైతులకు సాగునీరు అందించకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు చెప్పులతో సమాధానం చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ కుమార్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లబోతు భాస్కరరావు, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు , తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలనూ ధ్వంసం చేసిన పాపం మీదే

- రాష్ట్రానికి చేసిన ద్రోహం ఒక్కొక్కటిగా బయటకు వస్తుంది
- ప్రజలను మిస్ గైడ్ చేసేందుకే పర్యటనలు
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉండి అన్ని రంగాలను ధ్వంసం చేసిన పాలన బిఆర్ఎస్ దే. రాష్ట్రానికి చేసిన నష్టం, ద్రోహం ఒక్కొకటిగా బయటకి వస్తున్నాయి. అందుకే ప్రజల మైండ్ ను డైవర్ట్ చేసేందుకు కెసిఆర్, కేటీఆర్ నల్లగొండ జిల్లాలో పర్యటనలు చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అబద్ధాలు, అసత్యాలను ప్రచారం చేస్తూ పొలంబాట పేరుతోటి ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఇది జిల్లా ప్రజలు గమనించాలి.. అర్థం చేసుకోవాలి.. ఆలోచించాలి అని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్, కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దొంగాటలను, ఆరోపణలను ఎండగట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవాకులు, చేవాకులు పేలుతున్నారు. వేటాడుతాం, వెంటాడుతాం, తరుముతాం, రణరంగం సృష్టిస్తామని అంటున్నారు. ఒకవైపు నీ బిడ్డను ఈడి వేటాడుతుంది. మరోవైపు నిన్ను ఫోన్ టాపింగ్ వెంటాడుతుంది. బయటకు వెళ్లేందుకు ముఖం చూపించుకునే పరిస్థితి లేక అబద్ధపు మాటలతో ప్రజల్లోకి వెళ్లాలని యాత్ర చేస్తున్నారు. ఇది ప్రజలు గమనించాలన్నారు. 9 సంవత్సరాలు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి జిల్లాలో అదనంగా ఒక్క ఎకరానికైనా సాగునీరు తెచ్చారా అని ప్రశ్నించారు. సొరంగమార్గాన్ని పూర్తి చేశావా? బ్రాహ్మణ వెల్లముల పూర్తయిందా? శివన్న గూడెం, డిండి సంగతి ఏంటి? పిలాయి పల్లి, ధర్మారెడ్డి సంగతి ఏంది? ఏ ప్రాజెక్టు పూర్తి చేసిన పాపాన పోలేదు. ఈ విషయం తెలిసి కూడ జిల్లాలో కేసీఆర్, కేటీఆర్ పర్యటన చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాను నాశనం చేసింది, దగా చేసింది, మోసం చేసింది వారేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ప్రజలకు క్షమాపణ చెప్పి జిల్లాకు వస్తే ఆలోచించే వారని అన్నారు. కరువు వస్తే ప్రజలకు ధైర్యం చెప్పాలి కానీ రైతులు ఆత్మహత్య చేసుకునే విధంగా ,తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో మారు సెంటిమెంట్ ను తెరపైకి తెస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి కోమటిరెడ్డి ఆధ్వర్యంలోనే బ్రాహ్మణవెల్లముల ప్రాజెక్టు, సొరంగ మార్గానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 285 కోట్లతో పిలాయి పల్లి, ధర్మారెడ్డి కాలువ టెండర్ అయితే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, గులాబీ కాంట్రాక్టర్ల పాపాన ఆ ప్రాంతంలో పశువులు తాగడానికి కూడా నీళ్లు లేకుండా పోయిందన్నారు. గురుకుల పాఠశాలల గూర్చి మాట్లాడే కెసిఆర్ ఒక్క గురుకులానికైనా సొంత భవనాన్ని నిర్మించారా అని ప్రశ్నించారు. ఓడిపోతే ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో, ప్రజల పక్షాన ఉండలేరా అని అన్నారు. కాళేశ్వరం పిల్లర్లు మరింత కుంగి తెగిపోయే ప్రమాదం ఉందని స్వయంగా మేనేజ్మెంట్ బోర్డ్ చెప్పిందని అన్నారు. పిల్లర్లు కుంగటం సర్వసాధారణమని కెసిఆర్ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికోసం ఎడమ కాలువకు నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎడమ కాలువ పరిధిలోని జిల్లాలలోని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎడమకాల్వ ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్ఎస్పీ అధికారులు సోమవారం సాయంత్రం నీటిని విడుదల చేశారు.ఎడమ కాలువ పరిధిలోని వివిధ గ్రామాలలోని రిజర్వాయర్, చెరువుల్లో, కుంటలలో నీటిని నిలువ చేసుకొని మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించేందుకు నీటినివిడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేసవిలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం తెలుసుకున్న ప్రభుత్వం ఎడమకాల్వ ద్వారా నీటిని విడుదల చేయాలని ఆదేశించడంతో ప్రాజెక్టు అధికారులు మొదట 1000 క్యూసెక్కులను విడుదల చేశారు. అనంతరం పెంచుకుంటూ 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని నీటిని పొదుపుగా ఉపయోగించాలని అధికారులు కోరారు.

ఇప్పటి వరకు 31.39 లక్షలు పట్టివేత :ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎన్నికల కోడ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు ఆధారాలు లేకుండా పలు వాహనాలలో తీసుకు వెళ్తున్న 31 లక్షల 39వేల367 రూపాయలు పలువురి మంచి స్వాధీనం చేసుకున్నామని ఆర్డీఓ శ్రీనివాస్ రావు తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 13 కేజీల 600 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ అసెంబ్లీ పరిధిలో 264 పోలింగ్ బూత్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5250 మంది పిడబ్ల్యుడి 85 సంవత్సరాల పైబడిన ఓటర్లకు అందజేసినట్లు పేర్కొన్నారు. వారికి ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.ఎన్నికల్లో జరుగుతున్న ఎటువంటి అవకతవకలు ఉన్నా కానీ కంట్రోల్ రూమ్ నెంబర్ 8689 295001 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సి విజిల్ యాప్ ద్వారా కూడా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన పై ఫిర్యాదు చేసినట్లయితే 90 నిమిషాలలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.



అన్ని ప్రాంతాల్లోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- తాగునీటి సమస్య రాకుండా చూడాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అన్ని ప్రాంతాలలో యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం, తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలుకు గాను అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, అవసరమైతే పెంచాలని సిఎస్ తెలిపారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు తో పాటు,మరో వైపు 2023-24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. రిజర్వాయర్లు నిండుకోవడం, భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో పట్టణాలు, గ్రామాలు మారుమూల గిరిజన ప్రాంతాలలో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, డిపిఓ మురళి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ,మెడికల్ అండ్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఆర్టిస్ట్, సాహితీ వేత్త సుదర్శన్ మృతి

- జర్నలిస్టుగా, కళా దర్శకునిగా సేవలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రముఖ ఆర్టిస్టు, సాహితీ వేత్త దాసి సుదర్శన్ (72) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. మిర్యాలగూడలో ప్రముఖ ఆర్టిస్ట్ గా,సాహితీవేత్తగా సురపరిచితులైన సుదర్శన్ నాగార్జునసాగర్ జూనియర్ కాలేజ్ లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తూ, ఎంతోమంది విద్యార్థులను కళల వైపు, సాహిత్యం వైపు మళ్లించి నుంచి నిష్ణాతులను చేశారు. ఆర్టిస్టుగా, సాహితీవేత్తగానే కాకుండానే కాకుండా ఆయన జర్నలిస్టుగా కూడా వివిధ పత్రిక ల్లో వ్యాసాలు, వార్తలు రాస్తూ ప్రజ్ఞ పాటవాలను నిరంతరం ప్రకటిస్తుండేవారు. ఆయన సినిమా రంగాన్ని కూడా ఆయన సులపరిచితులే. ప్రముఖ దర్శకులు కళాకారులు బి.నర్సింగరావు తీసిన అనేక సినిమాలకు ఆయన కళాదర్శకుడిగా కాస్ట్యూమ్ డిజైనర్ గా పనిచేశారు. నర్సింగరావు తీసిన దాసి సినిమాకు అందుకున్న ఐదు జాతీయ అవార్డులలో సుదర్శన్ కాస్ట్యూమ్ డిజైనర్ గా జాతీయ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత జాతీయ అవార్డులు జూరీలు ఆయన సభ్యులుగా నియమితులయ్యారు.ఆయన గురుత్వంలో అనేకమంది శిష్యులు తయారయ్యారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణకు ఆదేశం

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటిలోని వెంచర్లల్లో కొందరు జర్నలిస్టులు తప్పుడు పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లను రద్దు చేయాలని కోరుతూ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం ఆర్డీఓ సుబ్రహ్మణ్యంకు సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపి ఆధారాలతో సహ నివేదిక సమర్పించాలని ఎంపీడీఓ అనురాధ కి, తహశీల్దార్ దశరథకు ,మున్సిపల్ కమిషనర్ మనీ కరణ్‌కు ఆర్డీఓ ఆదేశాలు జారీచేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | ఏప్రిల్ 02. 2024 | www.navatelangana.com

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన నాతి వెంకన్న

నవతెలంగాణ-నాగారం



కాంగ్రెస్ నుండి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్నగౌడ్ సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటారన్నారు..

కేసీఆర్‌ది పొలంబాట కాదు..వైరాగ్యయాత్ర

- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట


బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ చేసింది పొలంబాట కాదని..వైరాగ్యయాత్ర అని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతుల గురించి మాట్లాడే నైతికహక్కు కేసీఆర్‌కు లేదన్నారు.వరివేస్తే ఉరి అన్న కేసీఆర్ ఆ రైతుల గురించే మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర క్రాప్ హాలిడే ప్రకటించిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు.గతేడాది ఐకేపీ సెంటర్లలో దళారులు రాజ్యమేలారని, కానీ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కరువుపై చర్యలు చేపట్టిందని తెలిపారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో సారు కారు పదహారు అన్న బీఆర్ఎస్‌కు ఇప్పుడు అభ్యర్థులు పరారయ్యే దుస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు.ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.

ఎన్నికల విధులు,బాధ్యతలపై పారదర్శకంగా ఉండాలి

- జిల్లాలో మొదటి రోజు శిక్షణకు 1188 మంది హాజరు
- శిక్షణకు హాజరు కాని సిబ్బంది రెండోరోజు శిక్షణలో తప్పక పాల్గొనాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు.సోమవారం సూర్యాపేట సెగ్మెంట్ సంబంధించిన పీఓ, ఏపీఓలకు స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కలెక్టర్ మాట్లాడారు.సిబ్బంది విధులు, బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈవీఎం యంత్రాల పనితీరుపై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.రెండు రోజుల శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పీఓ,ఏపీఓలు పోలింగ్‌కేంద్రాల్లో సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు.జిల్లాలో జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పీఓ,ఏపీఓలు ఈవీఎంయంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మాక్‌పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వి.వి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1416 మంది పీఓ,ఏపీఓలకు గాను మొదటి రోజు 1188 మంది హాజరయ్యారని, మొదటి రోజు హాజరు కానీ 228 మంది సిబ్బంది రెండో రోజు శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని,లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని సూచించారు. జిల్లాలో పోలింగ్‌కు ముందస్తుగా ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఓటర్ సహాయ కేంద్రాల ద్వారా త్వరితగతిన ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉపయోగ పడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, డీఏఓ జి.శ్రీధర్‌రెడ్డి, ఎన్నిక సిబ్బంది మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' వార్తా కథనానికి స్పందన

మొక్కలకు నీరుపోయించిన గ్రామపంచాయతీ అధికారులు

నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారాయి.ఉండ్రుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనం నీళ్ల పోసేవారు లేక, మొక్కల ఆలనాపాలనా చూడక పోవడంతో మొక్కలు ఎండి పోతున్నాయి. ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పం ఫలించడం లేదని 'నవతెలంగాణ'లో వార్తా కథనం ప్రచురిత మవ్వడంతో సోమవారం అధికారులు స్పందించారు.గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్‌తో ఎండిపోతున్న మొక్కలకు నీరు పోయించారు.



236 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- అదనపు కలెక్టర్ బీఎస్.లత

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా 236 ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటుచేసిందని,ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని,ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని అదనపు కలెక్టర్ బీఎస్.లత అన్నారు.సోమవారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 236 ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటివరకు 72 ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించామన్నారు.మేరకు రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బీగ్రేడ్ ధాన్యానికి రూ.2183 చెల్లిస్తామన్నారు.ధాన్యంలో తేమశాతం 17 ఉండాలని రైతులకు సూచించారు.అలాగే వేసవి దృష్ట్యా రైతులకు నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,నీడకోసం టెంట్లు,కుర్చీలు తదితర మౌలికవసతులు కల్పించాలన్నారు.తూకంలో ఇబ్బందులు తలెత్తకుండా సరైనవిధంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్‌సప్లైఅధికారి మోహన్‌బాబు,తహసీల్దార్ రమణారెడ్డి, వ్యవసాయశాఖ మండలఅధికారి బాలకృష్ణ,ఎంపీఓ భీమ్‌సింగ్ నాయక్, ఏఈఓ లక్ష్మీప్రసన్న,ఏపీఎం పొడిశెట్టి నర్సయ్య,సీసీలు గడ్డం గిరి,నర్సింగ్‌నాయక్ పలు ధాన్యం కొనుగోలుకేంద్రాల నిర్వాహకులు, వీబీకేలు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తుండ్రు

నవతెలంగాణ-కోదాడరూరల్

కొంతమంది ఆస్పత్రి నిరోధకులు ప్రభుత్వాస్పత్రి ప్రతిష్టను దెబ్బ తీయాలని చూస్తున్నారని ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ దశరథ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆస్పత్రిలో తక్కువ శానిటేషన్ సిబ్బంది ఉన్నా ఆరోగ్యశ్రీ ఆపరేషన్లను గణనీయంగా పెంచానన్నారు.సోమవారం 160 మందిపేషెంట్లను పరీక్షించామన్నారు.80 మందికిపైగా గర్భిణులను పరీక్షించామన్నారు.కొంతమంది నిరోధకులు కుక్కకాటు ఇంజెక్షన్లను అమ్ముకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని,అందులో వాస్తవం లేదన్నారు.ఆయన వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

దేశంలో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ప్రతికార్యకర్తా ముందుండాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపుపాండు అన్నారు.సోమవారం స్థానికంగా నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో జరగబోతున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీలు ఏకం కావాలని, తద్వారా బీజేపీని ఓడించాలని కోరారు. సీపీఐ(ఎం) నిరంతరం దేశంలో పేద వర్గాలకు అండగా నిలబడి పనిచేస్తుందన్నారు. ఈసమావేశంలో పార్టీజిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులుశీలం శ్రీను, తుమ్మకొమ్మ యోన, రేపాకల మురళీకృష్ణ, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నవీరమల్లు, సీనియర్ నాయకులు పాశంవెంకట నారాయణ, పిట్టల నాగేశ్వరరావు, పట్టణ కమిటీసభ్యులు రేపాకులవీరస్వామి,తురక వీరయ్య, శీలంవెంకన్న,గణపవరం శ్రీను,శీలం సాంబయ్య, చింతకాయల పర్వతాలు, నకినబోయిన శంభయ్య పాల్గొన్నారు.



అంతర్జాతీయ స్థాయిలో నిఖిల్ ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన దార్ల నిఖిల్ స్కెచ్ కాంపిటేషన్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించి మెడల్స్ సాధించారు.హుజూర్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్న నిఖిల్ సెప్టెంబర్ నెలలో నిర్వహించిన పోటీలలో మెడల్, జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిఖిల్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



153 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని పెద్ద సీతారాంతండా, నారాయణగూడెం గ్రామాల్లో సోమవారం మండల ఇంచార్జి పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్ ఆధ్వర్యంలో 153 పశువులకు సోమవారం గాలికుంటువ్యాధి నివారణా టీకాలేశారు. రైతులకు టీకాల ఆవశ్యకతను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది వీఎల్ఓ శ్రీనివాసరెడ్డి, జుబైర్, గోపాలమిత్రలు వెంకన్న, నగేష్, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ఉన్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ రూ.2 లక్షల రుణమాఫీనీ వెంటనే మాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఎండిపోయిన వరిపంటలకు వెంటనే రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్,ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,కునుకుంట్ల సైదులు, ఉదయ్‌గిరి,కాకి మోహన్‌రెడ్డి,దశరథ,నర్సింహారావు,సామనర్సిరెడ్డి, సంజీవరెడ్డి, కమల్ల శ్రీను, రవి,నల్గొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-నూతనకల్

పార్లమెంట్ ఎన్నికల నిబంధనలో భాగంగా నిబంధనను ఉల్లంఘించి డబ్బులు, మద్యం అక్రమ తరలింపును నివారించడం కోసం సోమవారం మండలకేంద్రంలో ఎస్సై జె.సైదులు వాహనాలను తనిఖీ చేశారు.ఆయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



'విద్యార్థులు ఇష్టపడి చదివి అభివృద్ధి సాధించాలి'

నవతెలంగాణ-చిలుకూరు

పాఠశాలలో చదివే విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోదాడ ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మెన్ పందిరి నాగిరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో 25ఏండ్లుగా సాయిగ్రామర్ స్కూల్ ఏర్పడి వార్షికోత్సవం నిర్వహించుకుంటున్న సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు.తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభ తాను అనుకున్న దానికంటే ఎక్కువగా ఉన్నారన్నారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో గ్రామంలోని పలువుర్ని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో సాయిగ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ గవిని ఆంజనేయులు ,ఉపాధ్యాయులు ఉమా, స్రవంతి,వినోద్, అమృత, విద్యార్థులు పాల్గొన్నారు.



తైక్వాండో పోటీలలో మెడల్స్ సాధించిన హుజూర్‌నగర్ విద్యార్థులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో మార్చి నెల 31వ తేదీ నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్‌కు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలో మెడల్స్ సాధించినట్లు కోచ్ అంబేద్కర్ తెలిపారు. ఎన్ జైవర్ధన్‌రెడ్డి, ఎన్.నాగచరిత, జి.గౌతమ్‌కృష్ణ, ఎం. విశ్వక్సేన, సీహెచ్.షణ్ముఖ ప్రియా గోల్డ్ మెడల్ సాధించారని, అదేవిధంగా ఎన్.నాగరోహన్, ఎన్.హర్షిత్, శ్రీ వర్షిత్ సిల్వర్ మెడల్స్ సాధించగా కీర్తిసీరూప్, అగస్త్యబ్రాంజ్ మెడల్స్‌సాధించారన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-మునగాల

గణపవరం బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మునగా గణపవరం గ్రామం వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారని చెప్పారు.బ్రిడ్జి లేని కారణంగా దశాబ్దాలుగా ఈ రహదారిపై వెళ్ళేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు.మునగాల నుండి కీతవారిగూడెం పోయే ప్రజానీకానికి ఏమాత్రం వర్షాలు, వరదలు వచ్చిన ప్రజల ప్రయాణానికి ఆటంకం కలిగేదని గుర్తు చేశారు.సీపీఐ(ఎం),ఈ ప్రాంతప్రజల పోరాటఫలితంగా గణపవరం వాగుపై బ్రిడ్జికి నిధులు మంజూరై నిర్మాణ పనులు చేపడుతున్నారని చెప్పారు. ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని కోరారు.

బొడ్రాయి వార్షికోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో శీతలమాత నాభిశిల (బొడ్రాయి) ఆరవ వార్షికోత్సవం సోమవారం కనుల పండువగా జరిగింది. బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి పెద్దఎత్తున జలాభిషేకాలు జరిపి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆవుల రామారావు, బొడ్రాయి పున్న ప్రతిష్టా కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీదేవి,భూదేవి కల్యాణవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

నవతెలంగాణ-మేళ్లచెర్వు

మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్, శ్రీనగర్‌కాలనీలో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 26వ బ్రహ్మోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజచిన్నజీయర్‌స్వామి, అహోబిల రామానుజజీయర్‌స్వామి మాట్లాడారు. స్వామి వారి కల్యాణం, బ్రహ్మోత్సవం ద్వారా భక్తుల్లో దైవచింతన పెరుగు తుందన్నారు శుభకృత నామసంవత్సరంలో అయోధ్యలో శ్రీ రామమందిరం పునర్‌నిర్మాణం ద్వారా శుభమైన సంవత్సరముగా అభివర్ణించారు. నిత్య భాగవత ఆరాధన వలన ప్రతి మనిషిశాంతమైన జీవితానిన పొందుతారని, తద్వారా లోకమంతా ఆనందమయం అవు తుందన్నారు.అనంతరం శ్రీక్రోదినామసంవత్సర పంచాంగ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.భక్తులకు మంగళశాసనములు అందజేశారు.ఈ కార్య క్రమంలో మైహోమ్ ఇండస్ట్రీస గ్రూప్ చైర్మెన్ దంపతులు జూపల్లి రామేశ్వర్‌రావు, శ్రీ కుమారి, జూపల్లి వినోద్ రావు, భార్గవి దంపతులు, జూపల్లి రంజిత్‌రావు రంజిత దంపతులు, జూపల్లి శ్యామ్‌రావు,సంస్థ ప్రతినిధులు మునగాల రామ్మోహన్ రావుఅరుణదంపతులు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, అనురాధ దంపతులు, హెచ్‌ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ బి. రాజగోపాల్ దంపతులు, శ్రీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నల్గొండ, హిమబిందు, ఇన్‌స్పెక్టర్ అఫ్ బాయిలర్స్ హైదరాబాద్, పరిసర గ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్రకీలకం

- అదనపు కలెక్టర్ బీఎస్.లత

నవతెలంగాణ-తుంగతుర్తి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు విధులు నిర్వహించే అధికారులకు ఈవీఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అసిస్టెంట్ అధికారి, సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత,ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను 245 ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల,ముఖ్యంగా ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని,బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం,మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.పోలింగుకు ముందు మాక్‌పోల్ నిర్వహించాలన్నారు.మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలన్నారు.నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రమణారెడ్డి, అమీన్‌సింగ్, నియోజకవర్గస్థాయి మాస్టర్‌ట్రైనర్లు భాస్కర్, అశోక్‌రెడ్డి,సత్యనారాయణరెడ్డి, సైదులు, గోపయ్య, రవీంద్రబాబు, సతీష్, తుంగతుర్తి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి,మహమూద్‌అలీ, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.



వైభవంగా ప్రతిష్ఠా విగ్రహాల ఊరేగింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం లో ప్రతిష్ఠించే విగ్రహమూర్తులను సోమవారం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈనెల 19, 20, 21వ తేదీలలో విగ్రహాల ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.కలియుగ ప్రత్యక్ష దైవం తిరుపతి పట్టణంలో కృష్ణశిల లతో అత్యంత ఆకర్షణీయంగా మలిచిన కోదండ స్థానిక శ్రీవాణి పాఠశాల ఆవరణ నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై విగ్రహమూర్తులను మేళ తాళాలతో జాతీయ రహదారి గుండా ఊరేగింపు చేశారు,ఆలయకమిటీ సభ్యులు పట్టణ పురప్రముఖులు కొనతం సత్యనారాయణరెడ్డి, రాచకొండరామన్న, కొనతం సీతారాం రెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, రమణారావు, కొనతంకృష్ణారెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,బాల వెంకటేశ్వర్లు, ధూళిపాల ధనుంజయనాయుడు,సంకల మద్ది సత్యనారాయణరెడ్డి, ఇంజమూరి రాములు, కొత్త లక్ష్మణ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ వేలం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 4 గురువారం ఉదయం 10 గంటలకు దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు అమ్ముకోవడానికి,తలనీలాలు సేకరించుకునేందుకు ఏడాది పాటు బహిరంగవేలం వేస్తున్నామని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వాహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగలవారు దేవాలయంలో మీ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు సెల్ 9866025576 కు సంప్రదించాలని తెలిపారు.



నవోదయ ఫలితాల్లో శ్రీస్కూల్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్

నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కోదాడ శ్రీ స్కూల్ విద్యార్థి వశిష్ట గౌతమ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో ప్రవేశానికై అర్హత సాధించాడు. కాగా సోమవారం పాఠశాల ఆవరణలో నవోదయ సీటు సాధించిన విద్యార్థితో పాటు తల్లిదండ్రులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.నరేష్, కరస్పాండెంట్ వేదంతరావులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రశాంతి, నర్సింహారావు, జోసఫ్ పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నాగారం

మండలకేంద్రంలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బ్రహ్మయ్య కోరారు.మండలకేంద్రంలో వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, సీసీ రామయ్య వీఓ విజయలక్ష్మీ, సుగుణమ్మ, రైతులు జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, పాల్వాయి పరుశరాములు,ఆకారపు శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మునగాల :రైతులు ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు,ఎంపీడీఓ రమేశ్‌దీనదయాల్ కోరారు. మునగాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో బరాఖత్‌గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునగాల పీఏసీఎస చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, సీఈఓ రాజుల బసవయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి: రైతులు పండించిన ప్రతి ధాన్యపుగింజను కొనుగోలు చేయాలని ఏపీఎం మల్లేష్ అన్నారు. మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో అర్వపల్లి జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ పాటి వెంకట్‌రెడ్డి, మేకల సునీత, కాగితాల కరుణశ్రీ,గౌని వెంకన్న,నిమ్మల నిరంజన్, నర్సింగ శ్రీనివాస్ గౌడ్,సోమయ్య,నసీర్, కృష్ణమూర్తి,రాంబాబు,వెంకన్న, నరేష్,వీరసోములు, రవీందర్,సీసీనాగేష్,వీఓఏలు కృష్ణకుమారి,పద్మ,వీరయ్య, సత్యనారాయణ,సురేష్,జలేందర్ పాల్గొన్నారు.



మునగాలలో..

పెన్‌పహాడ్: మండలంలోని మహ్మదాపురం,అనాజీపురం గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం అజయ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణసందీప్, ఏఈఓ రేణుక, సీసీ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు జానీ, నాగేశ్వరావు, వీఓఏలు ధనలక్ష్మి, విజయ, కమిటీ సభ్యులు లక్ష్మి, నీరజ, సుమతి, ఇందిరమ్మ, మమత, కళమ్మ పాల్గొన్నారు.

తిరుమలగిరి :మండలంలోని బండ్లపల్లి గ్రామంలో సెర్ప్,ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని తహసీల్దార్ లింగాలసుధా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు ఏపీఎం సైదయ్య,సీసీ ఈదయ్య, సంఘబంధం అధ్యక్షులు మరియమ్మ, సెంటర్ ఇన్‌చార్జి ముడావత్ కవిత పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ :మండలపరిధిలోని కందగట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని తహసీల్దార్ వినోద్‌కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ అంజయ్య, ఏఈఓ రాచకొండ శివ కుమార్, సీసీ చందునాయక్,వీఐఓ లక్ష్మమ్మ,వీఓఏ పద్మ, స్వరాజ్యం, నాగమణి, పుష్ప, రేణుక పాల్గొన్నారు.

మద్దిరాల :మండలంలోని పోలుమళ్ల, మద్దిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యంకేంద్రాలను ఏపీడీ సురేష్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి,డీపీఎం అంజనేయులు, ఏపీఎం మైసయ్య, ఏఓ వికాస్‌పాటిల్, ఏఈఓ భవ్యశ్రీ, రైతులు వడ్డాణం రవీందర్, అమృతమల్లు, శ్యామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ :మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని దిర్శనపల్లిలో ధాన్యంకొనుగోలుకేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి మురళి, ఆర్‌ఐ ప్రసాద్, ఏపీఎం కర్నాకర్, సీసీ ముత్తయ్య, సరస్వతి,కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దహార్తి తీర్చేందుకు లింగస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యకర్తలు ఊరూరా ఇట్లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, కరంటోతు బిక్షపతి నాయక్,ఏపూరి సతీష్, వాంకుటోత్ బుజ్జి,ముదంగు నరసింహ, వంగూరి సత్తయ్య,కుక్కల నరసింహ, అంతటి ధనరాజ్ గౌడ్, నోముల మాధవరెడ్డి, మందుగల బాలకృష్ణ,ఉప్పల నాగరాజు, జక్కల యాదయ్య, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్నారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి ఏనుగు ఆదిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు ఏనుగు రామిరెడ్డి- రేవతి దంపతులు పాఠశాలకు సోమవారం పదిహేను వేల రూపాయల విలువైన బీరువాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజగోపాల్‌కు అందించారు. ఈ సందర్భంగా పిల్లల పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుకుంటున్న పాఠశాలకు ఉపయోగకరమైన వస్తువులు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంస్కృతి ఎన్నారం పాఠశాల నుంచి ప్రారంభం కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం రామ్ రెడ్డి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్సర్ బిక్షం, కూసుకుంట్ల బిక్షం రెడ్డి, మహేశ్వర చారి, సురేష్ పాల్గొన్నారు.

ఈవీఎంల పని తీరుపై సంపూర్ణ అవగాహనుండాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి

పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతు కే జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను 1052 ప్రిసైడింగ్ అధికారులకు, 1054 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఇ.వి.ఎం. యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని



సేకరించుకోవాలన్నారు. ఫారములు, కవర్స్, మెటీరియల్స్, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై అవగాహన పొందాలని, పోలింగుకు ముందు మాక్ పోల్ నిర్వహించాలన్నారు. మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలన్నారు. నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఫామ్ 17-సి లో పోలింగ్ వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ఎ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మీరందరూ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 డి ద్వారా వివరాలు ఇవ్వాలని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ రైస్ మిల్లును తరలించాలి



- రైతు సంఘం నాయకుల డిమాండ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని నేలపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని వరి పంట పొలాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. సర్వే నెంబర్ 95, 96లో బొమ్మిరెడ్డి మల్లారెడ్డి వరి పొలం ప్రక్కనే శ్రీలక్ష్మీ రైస్ మిల్లు నుండి వచ్చే పొట్టు పౌడర్ వల్ల సుమారు నాలుగు ఎకరాల పొలము పూర్తిగా తెల్లబడి వరి గొలుసు పాలు పోయకుండానే ఎండిపోయిందని రైతు సంఘం ఆధ్వర్యంలో పత్రికా విలేకరులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెల్గ శ్రీధర్ రెడ్డి తడక మోహన్ నేత మాట్లాడుతూ తక్షణమే మిల్లును తరలించాలని డిమాండ్ చేశారు. రైతు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి సంబంధిత అధికారులకు, రైస్ మిల్ యజమానులకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా రైస్ మిల్ యజమానులు రైతును ఇబ్బంది పాలు చేస్తూ ఏమాత్రం కూడా పొల్యూషన్ నుంచి కాపాడుకోవడానికి ప్రయత్నం చేయకపోగా రైతును బెదిరించారని ఆరోపించారు. ఇట్టి విషయమై సోమవారం నేలపట్ల రైతులు ఎలక్ట్రాన్ మీడియా సమక్షంలో వరి పొలాన్ని పూర్తిగా పరిశీలన చేయించి మీడియా ద్వారా సంబంధించి అధికారులు దృష్టికి తేవాలని రైతు బొమ్మ రెడ్డి మల్లారెడ్డి పక్షాన స్థానిక రైతు సంఘం తరపున కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహార ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెలగ శ్రీధర్ రెడ్డి, తడక మోహన్ నేత, పబ్బతి పుల్లయ్య, కటిక రాజయ్య, రైతులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నుండి సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం లక్ష్మీ గార్డెన్ ఆవరణలో భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ సమక్షంలో పార్టీ మండల నాయకులు సుదగాని సత్య రాజయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి రాచమర్ల సిద్దులు, బర్ల సిద్దులు, సుధాగాని మల్లేష్, అంగడి నగేష్ సీపీఐ(ఎం)లో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. సీపీఐ(ఎం) అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీ విధానాన్ని గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల, పట్టణ కార్యదర్శిలు దుపటి వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, మొరి గాడి రమేష్, నల్ల మాస తులసయ్య , పిక్క గణేష్ , మైళ నరసింహులు, గానగాని మల్లేష్, మొరిగాడి అజయ్,చేన్న రాజేష్, బోనగిరి గణేష్ పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీగిన అవిశ్వాస తీర్మానం

- ఆర్డీవో వైఖరిని నిరసిస్తూ ఆందోళ
- తటస్థ వైఖరి అనుసరించిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై నిర్వహించిన అవిశ్వాస తీర్మానం కోరం(సంఖ్యా బలం) లేని కారణంగా వీగిపోయిందని చౌటుప్పల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. సీపీఐ(ఎం) అనుసరించిన తటస్థ వైఖరే ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై నిర్వహించిన అవిశ్వాసం వీగిపోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో చౌటుప్పల్ ఆర్డీవో సమక్షంలో పోలీస్ భారీ బందోబస్తు మధ్య మధ్యాహ్నం 11 గంటల నుంచి 12 గంటల సమయంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. సమావేశపు హాల్లోకి మీడియాను సైతం అనుమతించలేదు. మండలంలో మొత్తం 13 మంది ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇటీవల సిపిఐ(ఎం)కు చెందిన గుజ్జ ఎంపీటీసీ దోడ వినోద్ రెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. మిగిలిన 12 మంది ఎంపీటీసీలలో బీఆర్ఎస్9, కాంగ్రెస్, సీపీఐ(ఎం, సిపిఐ ఒకటి చొప్పున మొత్తం12 మంది ఎంపీటీసీలకు ఏప్రిల్ 1న ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నిర్వహించనున్నట్లు ఆర్డీవో మార్చి 15న నోటీసులు అందజేశారు. చిల్లాపురం ఎంపిటిసి కాంగ్రెస్ క్యాంపులో చేరడంతో బిఆర్ఎస్‌కు 8 మంది మాత్రమే మిగిలారు. కాంగ్రెస్ క్యాంపులో ఎంపీపీతో పాటు బీఆర్ఎస్, సిపిఐ చెందిన ఇద్దరు ఉన్నారు. సీపీఐ(ఎం) మద్దతు ఇవ్వని కారణంగా సోమవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో బీఆర్ఎస్‌కు చెందిన వైస్ ఎంపీపీ ఆంగోతు రాజు, వాయిళ్ళపెల్లి ఎంపిటిసి దోటి జంగయ్య, పల్లగట్టు తండా ఎంపీటీసీ రజిత, జనగాం ఎంపీటీసీ గడ్డం రాములమ్మ,కంకణాలగూడెం ఎంపీటీసీ దోనూరు శ్రావణి, రాచకొండ ఎంపీటీసీ శివరాత్రి కవిత,సర్వేలు ఎంపీటీసీలు ఈసం యాదయ్య, నర్రిపావని, 8 మంది మాత్రమే హాజరవ్వడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. మొత్తం 13 మంది ఎంపీటీసీలకు 2/3 అంటే 9 మంది ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉండగా ఎనిమిది మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరవ్వడంతో అవిశ్వాసం వేగిపోయినట్లు ఆర్డీవో శ్రీనివాసరెడ్డి అధికారికంగా ప్రకటన చేశారు. ప్రస్తుత ఎంపీపీ గుత్తా ఉమాదేవినే ఎంపీపీగా కొనసాగుతుందని ప్రకటన చేశారు. ఇదిలా ఉండగా.. చౌటుప్పల్ ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి అధికార పార్టీకి తొత్తుగా మారాడని, చనిపోయిన ఎంపీటీసీతో కలిపి 13 మందిని ఎలా లెక్కల్లోకి తీసుకుంటారని ప్రశ్నించారు. 12 మంది ఎంపీటీసీలకు నోటీసులు అందజేసిన ఆర్డీవో బలనిరూపణల సమయంలో 13 మందిని ఎట్లా లెక్కల్లోకి



తీసుకుంటారని ప్రశ్నించారు. ఆర్డీవో వైఖరినిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆర్డీవోకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్డిఓ కారుకు అడ్డు తగిలారు. కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో సమాధానం చెప్పేంతవరకు కదలనియమని పట్టుబట్టారు. ఎంపీటీసీలకు మద్దతుగా వచ్చిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యాలయం ప్రధాన గేటు బయట పెద్ద ఎత్తున ఆర్డీవోను నిందిస్తూ నినాదాలు చేశారు. పోలీసుల జోక్యం వల్ల ఆర్డీవో సురక్షితంగా అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

ఎంపీటీసీని బహిష్కరించిన బీఆర్ఎస్

మండలంలోని చిల్లాపురం ఎంపీటీసీ సభ్యులు కరంటోతు విజయ దశరథలను బీఆర్ఎస్ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఎంపీపీపై నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేసినందుకు విజయలక్ష్మి దశరథను బీఆర్ఎస్ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్‌లో కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రైతులు పండించిన మొత్తం వరి ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్‌లో కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం పోచంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ మాట్లాడుతూ పోచంపల్లి మండల ప్రాంతాన్ని మూసి ప్రాంతం పేరుతో ధాన్యం బి గ్రేడ్‌తో ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా బి గ్రేడ్ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని కానీ పోచంపల్లి మాత్రమే బి గ్రేడ్ గా కొనుగోలు చేస్తూ రైతులను నష్టపోయే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పంట పోచంపల్లి మండల వ్యాప్తంగా మొత్తం ఏ గ్రేడ్ గానే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను అధికారులు ఎప్పుడు పరికివేక్షిస్తుండాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు పండించిన పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించారని, వెంటనే ఈ పంటకు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు నాయకులు పరమేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి

- బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరి



విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.7,200 కోట్లు విడుదల చేయాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎస్వీ హెూటల్లో నిర్వహించిన బీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లోనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన మాటలు నీటి మీద రాతలుగా మారాయి అన్నారు. అన్ని పార్టీలు బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు. బీసీ కార్పొరేషన్లను 56కు పెంచాలన్నారు తక్షణమే ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్ విద్యార్థుల సమస్యలు మరియు అన్ని రంగాల సమస్యలు పరిష్కరించాలన్నారు లేకుంటే లోక్సభ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,ఉపసర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాసాల యాదయ్య గౌడ్, నల్లమాసం నాదం, ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు పరధిన్, మనోజ్, మురళి, యూసన్, హాయ్ కిరణ్, మల్లేష్, ఫణి పాల్గొన్నారు.



మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా నాయకుల పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

మహనీయులు బాబు జగజీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావుపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల జయంతుల సందర్భంగా ఈనెల 5వ తేదీనుండి 14వ తేది వరకు జరిగే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, బుగ్గ మైసయ్య, జనగాం పాండు తదితరులు ప్రసంగిస్తూ కుల, మత, రాజాకీయాలకు అతీతంగా ప్రతీఒక్కరు మహనీయుల జయంతి ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, పడిగల ప్రదీప్, సురుపంగ శివలింగం, కార్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్,దొడ్డి యాదగిరి, దుబ్బ రామకృష్ణ, సురుపంగ సుభాష్, ఏశాల అశోక్ ,దేవరకొండ నర్సింహ చారి,మంగ ప్రవీణ్, క్యాసగళ్ల చందు, అన్నంపట్ల కృష్ణ,కుతాడి సురేష్,బాణోత్ భాస్కర్ నాయక్, దిరావత్ రాజేష్ నాయక్, నాగారం శంకర్, బుగ్గ దేవేందర్ ,నిలుగొండ శివశంకర్ దర్గాయి జహంగీర్, దర్గాయి దేవేందర్, చిలవేరు రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి

లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్ తెలిపారు. సోమవారం ఆయన తన ఛాంబరులో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమావేశమై మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లా లోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం లోని 127-ఎ సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ తేదీ సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారన్నారు. అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని తెలిపారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు, కరపత్రాలు, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు



చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతిపై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం ధరకు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, శ్రీకాంత్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు జీతాలు చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలం చిన్న కొండూరులో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల వేతనాలు గత 10 నెలల నుంచి ఇవ్వకపోవడం వలన అప్పులు చేస్తూ కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఏర్పడిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. చౌటుప్పల్ ఎంపీడీవోకి గతంలో గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించినా స్పందనలేదని త్రివ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశామని ఆదిమూలం నందీశ్వర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల ప్రతి నెల వేతనాలు చెల్లించాలని,పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులతో కలసి చిన్న కొండూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ ధర్నా కార్యకమంలో ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మాజీ ఎంపిటిసి ఎలకరాజు యాదగిరి గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శీను సిబ్బంది ప్రమీల, కిష్టయ్య, మారమ్మ, చెక్క కిష్టయ్య, రమేష్, పరమేష్, పోచమ్మ, అండాలు, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర నాల్గవ తరగతి ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గడ్డం జ్ఞానేశ్వర్‌ను సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండపల్లి సురేష్ కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కురెళ్ల యాదగిరి, నాయకులు పి.జగన్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



దళారులకు అమ్మి నష్టపోవద్దు

- జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-వలిగొండరూరల్

రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి నష్టపోవద్దని జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని అరూర్, గుర్నాథ్ పల్లి, గంగాపురం, వెంకటాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి గ్రామాలలో అరూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మి నష్ట పోవద్దని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు శ్రీనివాస్, రంజిత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ ప్రసన్న,సీఈఓ కృష్ణ, సిబ్బంది, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో శంకరయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ వరి ధాన్యాన్ని తూర్పార పట్టుకొని తాలు మట్టిపెడ్డలు లేకుండా ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌కి తీసుకురావాలని కోరారు. ధాన్యం ఏ గ్రేడ్ ధర రూ: 2203/- కామన్ ధర రూ.2183/- రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో దళారులకు అమ్ముకొని మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటేశర్లు, సిసి లు యాదయ్య, ప్రసాదు, వివికే వీరలక్ష్మి, ప్రభుత్వ అధికారులు, మహిళా సమాఖ్య సంఘం సభ్యులు, ఐకెపి సెంటర్ సిబ్బంది, రైతులు, రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని టేకులసోమారం సమీపంలోని రైలు పట్టాలపై సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన టేకులసోమారం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై వస్తున్న ఎక్స్ ప్రెస్ రైలుకు ఎదురుగా వచ్చి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు భువనగిరి రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృత దేహానికి పంచనామ నిర్వహించారు. మృతుని ఆదార్ కార్డు, ఆధారాల ప్రకారం భువనగిరి మండలంలోని వీరవెల్లి కమ్మగూడెంకు చెందిన చిన్న బత్తుల లాజర్ (42)గా గుర్తించామని, అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఏ ఎస్సై వెంకన్న తెలిపారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండల కేంద్రంలో సోమవారం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక, ఎలక్షన్ ఆఫీసర్ తుంగ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు బి. హనుమంతు, జనరల్ సెక్రటరీ ఎస్. సంతోష, జెయింట్ సెక్రెటరీ పి. రవికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ చాంద్ పాషా, మరియు కె. సిద్ధులు, సీనియర్లు లాయర్లు రావుల రవీందర్ రెడ్డి, గొట్టిపాముల బాబురావు, సీసా శ్రీనివాస్, నాగారం అంజయ్య బి. హరినాథ్, శ్రీహరి, జయ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

- రెవెన్యూ అదరపు కలెక్టర్స్ పి. బేన్ షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి

కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేయించాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా జరిగేందుకు సహకరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ మిల్లుల యజమానులకు సూచించారు. సోమవారం తన ఛాంబర్లో ఆయన మిల్లర్లతో సమావేశమై ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను, సిఎంఆర్ లక్ష్యాలను సమీక్షిస్తూ.. .. జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, కొనుగోళ్ల ప్రక్రియలో భాగంగా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వేగంగా అన్ లోడ్ చేయించాలన్నారు. అందుకు కావలసిన హమాలీల సంఖ్యను పెంచుకోవాలని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే ట్రక్ షీట్లను ఆన్లైన్ అనుమతించాలని సూచించారు. మిల్లుల వారిగా ఇచ్చిన ఖరీఫ్ 2023-24 సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసి జిల్లాను ముందంజలో నిలుపాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి, మిల్లర్ల ప్రతినిధులు, యజమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన యూత్ అధ్యక్షులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని సోమవారం హైదరాబాదులో కాంగ్రెస్ బొమ్మలరామారం మండల యూత్ అధ్యక్షులు రామిడి శ్రవణ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. విజయం కోసం తామంతా సైనికులా పనిచేస్తామన్నారు.

ఎమ్మెల్యే సామేల్‌ను కలిసిన చామల

నవతెలంగాణ-అడ్డ గూడూరు



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సామెల్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతు తెలియజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ వ్యవసాయ క్షేత్రంలోని వరి పొలాలను వీక్షించి అనంతరం అడ్డగూడూరు మండలం ధర్మారం బిక్కేరు వాగుపై నిర్మిస్తున్న చెక్ డాం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, వల్లంబట్ల రవీంద్రరావు, మాజీ ఉపసర్పంచి గంగరాజు, రాచకొండ సతీష్, సుంకరి జనార్ధన్, కిష్టునాయక్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'రుణమాఫీ చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తేదిన రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 4 నెలలు కావస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీని చేయలేదని ఓ ప్రకటనలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ఉప్పు కృష్ణ సోమవారం డిమాండ్ చేశారు. చాలామంది రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చారని అవి సకాలంలో చెల్లించకపోవడంతో బ్యాంకర్లు ఒత్తిడి తెస్తున్నారని నోటీసులు పంపడం ఇండ్ల మీదికి అధికారులను పంపడం లాంటివి చేస్తున్నారని త్రివ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎండాకాలం సీజన్లో వరికి బోనస్ 500 ఇస్తామని ఎన్నికల హామీలో ప్రకటన చేశారని ఈ పంట నుంచి దాన్ని వర్తింపచేయాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం చలువ పందిళ్ల వేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎన్నికల అధికారులు నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని ఏఆర్ఓ శ్రీనివాస్ రావు కోరారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పీఓ, ఏపీఓలకు స్థానిక కేఎస్ఎం డిగ్రీ కాలేజీ లో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఓలు, ఏపీఓలు ఎన్నికల నియమాలి పై, పోలింగ్ కేంద్రంలో నిర్వహించే విధులపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని, అలా అవగాహన కలిగి ఉన్నప్పుడే పారదర్శకంగా, ఎటువంటి సాధకబాదకాలు లేని ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ బాలాజీ నాయక్, జవహర్ లాల్ మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య, అంబటి శీను, రామచంద్రు, జనార్ధన్, గోవర్ధన్, సైదులు, వెంకటరెడ్డి, సైదిరెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లో పేద విద్యార్థులకు ఉత్తమ విద్య



నవతెలంగాణ-నాగార్జునసాగర్

పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్న గురుకుల విద్య సంస్థలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సైదులు అన్నారు.సోమవారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలను మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సైదులు సోమవారం పరిశీలించారు ఆయన పాఠశాలలోని అన్ని తరగతులను విధిగా తిరిగి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను తాను స్వయంగా కొన్ని అంశాల గురించి అడిగి విద్యార్థి నుంచి సమాధానాలను రాబట్టారు. అనంతరం ఆయన వసతి గృహం లోనే హాస్టల్ భోజనశాల తదితరుల ప్రాంతాలను పరిశీలించారు. డిగ్రీలో కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడంతో విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా సంబంధించిన అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట నలగొండ ఆర్ సి ఓ షకీన, ప్రిన్సిపల్ రజనీకాంత్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రవీంద్ర చారి, పూర్వ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాధవరెడ్డి పూర్వ విద్యార్థి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో స్టూడియో ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో మెయిన్ రోడ్‌లో మట్టిపల్లి లింగయ్య నూతనంగా ఏర్పాటు చేసిన ఫోటో స్టూడియోను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకుముందు మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన ఆలకుంట్ల గణేష్ సూర్యాపేటలో నూతనంగా ప్రారంభించిన నందిని ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ కంపెనీ లోగోను ఆవిష్కరించారు కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా క్విజ్ జాతీయ స్థాయికి ఎంపికైన తేజ విద్యాలయ పాఠశాల



నవతెలంగాణ-కోదాడరూరల్

ఫిట్‌ఇండియాక్విజ్ జాతీయస్థాయికి పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులోని తేజ విద్యాలయం విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ప్రభుత్వ క్రీడా సాధికార సంస్థ, కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో 8నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు శారీరక వ్యాయామం, క్రీడల పట్ల అవగాహన కోసం మూడేండ్ల నుంచి ఫిట్ ఇండియా క్విజ్ నిర్వహిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో ప్రాథమిక పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లనుంచి రాష్ట్ర ఫైనల్స్ ద్వారా ఒక్క జట్టును జాతీయఫైనల్స్‌కు ఎంపిక చేస్తారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో వేల పాఠశాలల నుంచి ప్రాథమిక పరీక్ష తర్వాత క్విట్‌ఇండియా ఫైనల్స్‌కు (8) పాఠశాలలు ఎంపిక చేసారు. సోమవారం సెమీ ఫైనల్ క్విజ్‌ను ఆన్లైన్ లో నిర్వహించారు. ఈ పోటీలను తెలంగాణ సాయి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయి కోచ్‌ల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆన్లైన్‌లో క్విజ్ పోటీలు జరిగాయి. పట్టణానికి చెందిన తేజ విద్యాలయ కొమరబండ విద్యార్థులు పల్లా హృతిక్ (10 వ తరగతి), కొంద్ర నవీన్‌కుమార్ (9 వ తరగతి)లు రాష్ట్ర స్థాయి ఫిట్ ఇండియా క్విజ్‌లో (100) పాయింట్లు సాధించి విజేతగా నిలిచారు.ఏప్రిల్ చివరి వారంలో న్యూఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి ఫైనల్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి విజేతలుగా వీరు రూ.2.5 లక్షల బహుమతి సాధించారు.జాతీయ ఫైనల్స్ లో గెలిచిన జట్టుకు రూ.35 లక్షలను బహుమతిగా ఇవ్వనున్నారు.విజేతలైన తేజ విద్యాలయ విద్యార్థులు హృతిక్, నవీన్ లను ఫిట్ ఇండియా క్విజ్ పర్యవేక్షణ కోసం కోదాడకు విచ్చేసిన సాయి హైదరాబాద్ రీజియన్ కబడ్డీ చీఫ్ కోచ్ ఎ. శ్రీనివాసరావు , పాఠశాల ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి అభినందించారు.

కార్మికుల సంక్షేమానికి అండగా కాంగ్రెస్: ఆర్డీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట



కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక డివిజన్ తాపీ పనివారల సంఘం కార్యాలయంలో నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఇంజనీర్లు ప్లాన్ మాత్రమే ఇస్తారని, వాటిని ఆచరణలోకి తెచ్చి సుందరమైన భవనాలు నిర్మించేది కార్మికులు నిజమైన ఇంజనీర్లు అన్నారు. గృహ యజమానుల మన్ననలు పొందేల నాణ్యతతో కూడిన ప్రమాణాలు పాటిస్తూ, భవనాలు నిర్మించాలన్నారు.కష్టపడే ప్రతి కార్మికునికి ఎల్లవేళలా సమాజంలో గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. సంఘాలకు అతీతంగా కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించు కోవాలన్నారు. అనంతరం డివిజన్ తాపీ పనివారల సంఘం నూతన అధ్యక్షులుగా వల్దాస్‌శ్రీను (రెబల్)పాటు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుత్తి నగేష్, ఉపాధ్యక్షులు ఇరువదిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, సహాయ కార్యదర్శి కుంచంరవి, కోశాధికారి పోలగాని భిక్షంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారోత్సవాన్ని చౌటుప్పల్ బార్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి వైష్ణవి హాజరయ్యారు. అమూల్యమైన సలహాలు, సూచనలు తెలిపారు. అనంతరం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షునిగా ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షునిగా తాడూరి పరమేష్, ప్రధానకార్యదర్శిగా రాపోలు వేణు, సంయుక్త కార్యదర్శిగా జెల్ల రమేష్, కోశాధికారిగా పడమటి మహిపాల్‌రెడ్డి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా మక్తాల నర్సింహా, గ్రంథాలయ కార్యదర్శిగా నర్రి స్వామి, మహిళా కార్యదర్శిగా అల్లి స్వాతి, కార్యవర్గ సభ్యులుగా జక్కర్తి శేఖర్, జంపాల శ్రీశైలం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో గత అడహక్ కమిటీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బాల్యం వెంకటాచలం, కార్యవర్గ సభ్యులు, 2023-24 అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి, పాల పరమేష్, కానుగుల వెంకటయ్య, రాధాకిషన్‌రావు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మెన్‌ను పరామర్శించిన కేటీఆర్



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో సోమవారం పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి కాలి గాయం తో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని విషయం తెలుసుకొని చైర్మన్ నివాసానికి వచ్చి ఆరోగ్య పరిస్థితులను మాజీ మంత్రి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి , గాదరి కిషోర్ , భాస్కర్ రావు,రవీంద్ర కుమార్,నోముల భగత్, పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్ ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, పల్లె రవి కుమార్,,పల్లా ప్రవీణ్ కుమార్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ సైది రెడ్డి , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ వివిధ హోదాల్లో వున్న నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఉదయం 10:30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండలాభివృద్ధి అధికారి చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు సరైన సమాచారంతో సకాలంలో హాజరుకావాలన్నారు.

పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన టెట్ పరీక్ష ఫీజు వెంటనే తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, ముదిగొంమురళీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ...టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందన్నారు. గతంలో ఒక పేపర్ రాస్తే 200 , 2 పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా అధిక ఫీజు పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు అండగా ఉండాలని,ప్రభుత్వం పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురుపాటి పరమేష్, నల్ల మనోహర్, బరిగెల జనార్ధన్,నిఖిల్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి డిఆర్‌డిఏ పిడి శారద పేర్కొన్నారు. మండలంలో రబి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సోమవారం ఆమె మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్ తో కలిసి. నెమ్మని, జువ్వి గూడెంషా పల్లి నక్కలపల్లి, పల్లెపహాడ్, భాజకుంట, అక్కెనపల్లి, తొండ్లాయి, మాండ్ర తిరుమలగిరి గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యానికి తెచ్చే ముందే శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీదేవి, ఏఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, సిసి జ్యోతి, వివి కే నూర్జహాన్, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతరం పేద ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిగా గెలిపించండి

- భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్
- సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- ప్రజలు డబ్బు రాజకీయాలను తిరస్కరించి అవకాశవాదులను ఓడించండి



నవతెలంగాణ-మోత్కూర్

భువనగిరి నియోజకవర్గంలో సాగునీటి సమస్య పరిష్కారమయ్యేంతవరకు పోరాటం చేస్తానని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత సమస్య సాగునీటి సమస్య అన్నారు. భువనగిరి ,నల్గొండ సూర్యాపేట వరకు కూడా నీటిని తీసుకెళ్లాలని ప్రతిపాదనని ఈ బస్వాపూర్ రిజర్వాయర్ ఎప్పటి వరకు పూర్తి అవుతుందో గడువు చెప్పే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా సీపీఐ(ఎం) తరపున అనేక ఉద్యమాలు చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ ఎంపీలు గెలిచారు ,బీఆర్ఎస్ ఎంపీలు గెలిచారు ఎమ్మెల్యేలు గెలిచారు అత్యంత ప్రజా జీవితాన్ని మలుపుతీసుకున్న నీరే ఆధారం ఈ ప్రాంతానికి ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నిస్తున్నామన్నారు. అందుకే సాగునీటి సమస్య ఈ భువనగిరికి కీలకమైందని ఈ ఎన్నికల్లో పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థిగా ప్రజలు నన్ను గెలిపిస్తే సాగునీటిపై పెద్ద యుద్ధమే చేస్తానని ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2014 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి చేస్తామని చెప్పారు. ఎక్కడైనా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చేశారా అని ప్రశ్నించారు. బీబీనగర్ లో ఎయిమ్స్ ఉంది కేంద్ర ప్రభుత్వం సంస్థ ఆధీనంలో ఉంది ఇన్ పేషెంట్ 750 పడకల ఆస్పత్రి కావాలే, కానీ150 బెడ్లు మాత్రమే రన్ అవుతున్నాయని రోజుకు 1500 నుంచి 1800 మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారని సరైన వైద్యం అందాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీబీనగర్ డైరెక్టర్ గా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాజీ ఎంపీ అరవింద్ ఉన్నారని సమస్యలు ఎక్కడ వేసినా గొంగడి ఉందన్నారు. ఇప్పటి వరకు ఎయిమ్స్ గేటు వద్ద సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ధర్నా చేసిందన్నారు. ఈ భువనగిరి పార్లమెంటు పరిధిలో వైద్య పడకేసిందని ఉపాధి హామీ చట్టం పని కేంద్ర ప్రభుత్వం అవసరం లేదని చెబుతుందని, పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ఉన్నత విద్య కూడా భువనగిరి కేంద్రంలో పడకేసిందన్నారు. ఉన్నత విద్య కావాలంటే హైదరాబాదుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. మౌలిక రంగాలు కూడా వెనుకబాటుకు గురవుతున్నాయన్నారు. గతంలో అనేక ఉద్యమాలు చేశామని ప్రభుత్వం మెడలు వంచి సాధించగలగామని నష్టపరిహారం ఇప్పించామని ప్రాజెక్టులు వేగం కావడానికి మా పోరాటాలు సిద్ధమైందని అందుకే ఉద్యమ పార్టీగా ప్రజల్లో మమేకంగా పనిచేస్తున్న మమ్మల్ని పార్లమెంటు పంపమని ప్రజల్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ కేంద్రం నుంచి ఎం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్లమెంటుగా అభ్యర్థులుగా ఉన్న ఏ ప్రజల్లో మమేకమై పని చేశారని, ఎన్ని ఉద్యమాల్లో పాలుపంచుకున్నారని. డబ్బు రాజకీయాలే వాళ్లను నడిపిస్తున్నాయని, డబ్బు రాజకీయాలను శాసిస్తుందని అందుకే ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న డబ్బు రాజకీయాలను తిరస్కరించాలని అవకాశవాదులను ఎన్నికల్లో ఓడించాలని కమ్యూనిస్టు ల అవసరం పార్లమెంట్లో ఉందని పోరాడే వారికి ఆయుధం ఇవ్వాలని కమ్యూనిస్టుల నిజాయితీని గుర్తించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో.ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్, కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

- ఇఫ్తార్ విందులో మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మదీనా మజీద్ లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, అందరిని కలుపుకొని వెళ్తామన్నారు. మైనార్టీ నామినేటెడ్ పోస్టుల్లో నల్లగొండ జిల్లా కేంద్రానికి కేటాయిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ మత పెద్దలు ఆఫీస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



బూర నర్సయ్యగౌడ్ అనవసరంగా నోరు పారేసుకుంటున్నాడు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి నియోజకవర్గం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై అనవసరంగా నోరు పారేసుకుంటున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆయన షీల్డుతోపాటు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు ప్రాణమిచ్చే కార్యకర్తలు ఉన్నారన్నారు. మాపై నోరు పారేసుకుంటే బూర నర్సయ్యగౌడ్‌కు డిపాజిట్ కూడా రాదన్నారు. భువనగిరి పార్లమెంట్ స్థానంలో నాలుగు లక్షల ఓట్ల మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. క్రీడారంగంలో యువత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్‌సాహు, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, అంతటి విజయలక్ష్మీ, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు వనజ, కాసర్ల మంజుల, సందగల్ల విజయ, కామిశెట్టి శైలజ, బ్లాక్ కాంగ్రెస్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, పందుల రాజేశ్‌గౌడ్, కేతరాజు అచ్చయ్య, రాచకొండ భార్గవ్ పాల్గొన్నారు.

13న కేవీపీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యక్రమాలు నిర్వహిస్తుందని, పూలే అంబేద్కర్ జన జాతర సందర్భంగా నల్లగొండ అంబేద్కర్ భవనంలో ఈ నెల 13న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈ నెల 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఈ నెల11 మహాత్మ జ్యోతిబాపూలే జ యంతి, ఈ నెల 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరం ప్రారంభకులు డాక్టర్ ధరనీధర్ ప్రముఖ కార్డియో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్రం దళితుల స్థితిగతులు పైన సెమినారు నిర్వహిస్తున్నట్లు దీనికి ముఖ్యఅతిథిగా అంబటి నాగన్న హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తె సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గాదే నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, కోడి రెక్క మల్లయ్య, ఒంటెపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్యామ్, దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, సోమలింగం నర్సింహా, శైలజ, బొడ్డు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పీఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా సైదులు



నవతెలంగాణ-కట్టంగూర్

ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యునిగా మండలంలోని ఇస్మాంపల్లి గ్రామానికి చెందిన మాద సైదులు ఎన్నికయ్యారు. యాదాద్రి భువనగిరిలో జరిగిన ప్రజానాట్యమండలి రాష్ట్ర సమావేశాలలో సైదులు ఎన్నికయ్యారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషిస్తానని ప్రజానాట్యమండలి బలోపేతానికి కృషి చేస్తానని ప్రజలను చైతన్యం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఎమ్మెల్యే వీరేశంను కలిసిన అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. తన అభ్యర్థిత్వంలో మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు స్థానం నుండి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని పేర్కొన్నారు తన సంపూర్ణం మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రచారంలో ముందున్న సీపీఐ(ఎం)

- ప్రజలతో మమేకమవుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ప్రచారంలో అందరికంటే ముందుంది. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ప్రజలతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా రాష్ట్ర పార్టీ ఎండి జహంగీర్‌ను ప్రకటించిన తర్వాత ముందుగా పుట్టిన ఊరు అయిన రామన్నపేట మండలం మునిపంపులకు వెళ్లి అక్కడి ప్రజల నాయకుల కార్యకర్తల ఆశీర్వచనం తీసుకున్నారు. పార్టీలకతీతంగా సీపీఐ(ఎం) అభ్యర్థిని బలపరచడానికి ముందుకు వస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, జనగాం, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, నియోజకవర్గాల్లో పార్టీ నాయకత్వాన్ని స్నేహితులను కలిసి తనకు మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి జహంగీర్ ని పిలిచి బంధువులు స్నేహితులు మద్దతు తెలుపుతున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ప్రతి ప్రాంతం సమస్యలు పూర్తిస్థాయిలో తెలిసి ఉండడం అనేక ఉద్యమాలలో పాల్గొనడం కలిసి వచ్చే అంశం.

వెన్నంటి ఉంటున్న చెరుపల్లి సీతారాములు..

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జహంగీర్ వెన్నంటి ఉండి మార్గ నిర్దేశం చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు పాటించే విధంగా కృషి చేస్తూ పార్లమెంటు నియోజకవర్గంలోని భువనగిరి, ఆలేరు, జనగామ నియోజకవర్గంలలో నియోజకవర్గం సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయాలను చూస్తూ నాయకులలో కార్యకర్తల్లో ఉత్తేజం నింపుతున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వీరయ్య భువనగిరి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించడంతోపాటు కార్మిక కర్షక వర్గాలలో పర్యటిస్తున్నారు. సోషల్ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తూ యువకులకు ఎన్నికల్లో నిర్వహించవలసిన పాత్రను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నారు.



సాహితీవేత్తల మద్దతు..

తెలుగు రచయిత, విశ్రాంత ఉపన్యాసకులు, సామాజికవేత్త, గ్రంథాలయ స్థాపకులు, సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు సాగిస్తూ కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు అందుకున్న డాక్టర్ కూరెల్ల విఠలాచార్య జహంగీర్‌ను దగ్గరికి తీసుకొని ఆశీర్వదించడంతోపాటు తన మద్దతును ప్రకటించారు. నేటి రాజకీయాలలో అవినీతి, అక్రమాలు, వ్యాపారాలు లేని వ్యక్తి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. తన జీవితమంతా ప్రజలకు ప్రజల యొక్క హక్కుల కోసం పనిచేసిన వ్యక్తిగా గుర్తించాలని కోరారు. పలువురు సహితి సంస్కృతి నేతలు ప్రజాసంఘాలవారు సీపీఐ(ఎం) అభ్యర్థికి మద్దతు తెలపడంతో పాటు గెలిపించాలని ప్రజలకు విన్నపం చేస్తున్నారు.

కళాకారుల మద్దతు..

ప్రజాతంత్ర, లౌకిక వాదులను గెలిపించాలని కోరుతూ ప్రజా నాట్య మండలి కళాకారులు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కి మద్దతు ప్రకటించారు. జహంగీర్ గెలుపు కోసం రెండు రోజుల పాటు భువనగిరిలో రాష్ట్రస్థాయి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఎన్నికలలో నిర్వహించవలసిన పాత్ర, ప్రజలకు ఎన్నికల ప్రాముఖ్యం, మత సామరస్యాన్ని వివరించనున్నారు. అందుకోసం నూతనంగా పాటలు, ఆటలు ప్రచారానికి అవసరమయ్యే అన్ని హంగులను సమకూర్చుకుంటున్నారు.

ఈవీఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన



నవతెలంగాణ-చండూరు

పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మునుగోడు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో డాన్ బోస్కో కాలేజీలో మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ఎంఈఓ గురువరా రావు, ఏఐఎంటి అధికారులు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ దీపాక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పల్లె కళ్యాణి పై నెగ్గిన అవిశ్వాసం

నవతెలంగాణ-చండూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కోర్టు ఆదేశాల మేరకు ఆర్డీవో సోమవారం ఎంపీపీపై అవిశ్వాస సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం పదిమంది ఎంపీటీసీలకు గాను 9 మంది హాజరయ్యారు. ఎంపీపీ పల్లె కళ్యాణి గైరాజరయ్యారు. అవిశ్వాసానికి మద్దతుగా 9 మంది ఎంపీటీసీలు చేతులెత్తారు. ఇందులో ఆరుగురు బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాగా ముగ్గురు కాంగ్రెస్ ఎంపీటీసీలు ఉన్నారు. త్వరలో ఇన్‌చార్జ్ ఎంపీపీ బాధ్యతలను వైస్ ఎంపీపీకి అప్పగించనున్నారు. ఈనెల 4న వైస్ ఎంపీపీ అవ్వారి గీత అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరగనుంది.

'మా డబ్బులు మాకు ఇవ్వండి మహాప్రభు'

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పైలాన్ కాలనీలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఖాతాదారులు తాము జమ చేసుకున్న డబ్బు తమకు ఇవ్వండి అంటూ సోమవారం పోస్ట్ ఆఫీస్ ని బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ పోస్ట్ ఆఫీస్ లో సబ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చేతివాటంని ప్రదర్శించి పోస్టల్ ఖాతాలలో ఖాతాదారులు జమ చేసుకున్న సుమారు రెండు కోట్ల నగదును కాజేసిన విషయం తెలిసిందే దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా పోస్టర్ ఉన్నతాధికారులు సర్వే నిర్వహిస్తున్నామంటూ నాలుగు నెలల పైగా కాలయాపన చేస్తూ వస్తున్నారని తాము పోస్ట్ ఆఫీస్ లో జమ చేసుకున్న డబ్బులను తమకు త్వరగా ఇవ్వాలని పలుమార్లు పోస్టల్ ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు . పోలీస్ అధికారులు కూడా పోస్టల్ ఖాతాలో నగదు మాయం చేసిన రామకృష్ణ ను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.దీనిపై దేవరకొండ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మదన్ మోహన్ ను వివరణ కోరగా ఖాతాదారుల నగదు పోవడంపై విచారణ కొనసాగుతుందని ఖాతాదారుల రికార్డుల నమోదు పూర్తి అయిందని దీనికి చేతివాటం ప్రదర్శించిన రామకృష్ణ స్టేట్మెంట్ రికార్డ్ చేసి ఉన్నతాధికారులకు పంపించి త్వరలో ఖాతాదారుల నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఐరీష్ విధానాన్ని ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

భవననిర్మాణ రంగంలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు వెల్ఫేర్‌బోర్డు కార్డులను కొత్తగా లేదా రెన్యువల్ చేసుకునే సమయంలో వేలిముద్రలు పడక కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారని,వారికి ఐరీస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని భవన నిర్మాణ కార్మిక సీఐటీయూ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఉపాధ్యక్షులు నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు పని చేసే భవన నిర్మాణ కార్మికులు చేతి వేళ్ళు అరిగి వేలిముద్రలు పడడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కంచుపాటి రాంబాబు ,షేక్ ముస్తఫా, తమ్మిశెట్టి రాములు, పల్లపు రామకృష్ణ, వెంకన్న, ములకలపల్లి పద్మ, రామకృష్ణ, సూర్యనారాయణాచారి, నాగేశ్వరరావు, రాకేష్, రోజమ్మ,చిన్నసైదులు, అక్బర్, షేక్ మీరా ,తిరపయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ ఒక వేదిక

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన క్రియేటర్స్ అందరికీ తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ ఒక వేదిక లాగా ఉపయోగపడుతుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.తెలుగు డిజిటల్‌మీడియా ఫెడరేషన్ ఏర్పడిన సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ నోవోటెల్‌లో జరిగిన కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి,సినీ నటుడు విజయ్‌దేవరకొండతో కలిసి నిర్వహించిన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు.క్రియేటర్స్ గ్రామీణ ప్రాంతాలకి సంబంధించిన సమస్యలపై పోరాడడానికి ఒక వేదికను ఏర్పాటు చేసిన ప్రముఖులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సినీ ఇండస్ట్రీలో ఎదగాలంటే గాడ్ ఫాదర్ ఉండాలని వినేవారమని కానీ సోషల్ మీడియా వచ్చిన తర్వాత క్రియేటర్స్‌కి టాలెంట్ తప్ప ఇంకేమీ అవసరం లేదన్నారు.మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. క్రియేటర్స్ అంతా కలిసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యకై తమ వంతు కృషి చేయాలని కోరారు.

బెట్టింగ్ నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా బెట్టింగ్ నిర్వహకులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని,పోలీసు యంత్రాంగాన్ని కోరారు. బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల అనేక జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, అనేక కుటుంబాలు రోడ్డున పడి నాశనం అవుతున్నాయన్నారు. ఈ బెట్టింగ్ విశ సంస్కృతి పట్టణాల నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపించిందన్నారు.రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశతో భార్యల మీద బంగారం తాకట్టు పెట్టి మరి బెట్టింగ్ లు పెడుతున్నారని, చివరకు చాలామంది ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు.ఎంతమంది జీవితాలను ఆగం చేస్తున్న ఈ బెట్టింగ్ వ్యసనానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని కోరారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
సూర్యాపేట వారి సమక్షమున
ఐ.ఏ.నెం. 738 ఆఫ్ 2013
ఇన్
ఓ.యస్.నెం. 219 ఆఫ్ 2015

మండల్‌రెడ్డి సతీష్ రెడ్డి .....వాది
మరియు
1.షేక్ రజియా భర్త ముస్తఫా (చనిపోయినారు)
2. షేక్ ముస్తఫా తండ్రి యాకుబ్ అలీ .....ప్రతివాదులు

టు,
శ్రీ షేక్ ముస్తఫా తండ్రి యాకుబ్ అలీ, వయస్సు 50 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం. 1-8-75/1/1. భగత్ సింగ్ నగర్, సూర్యాపేట పట్టణము & జిల్లా.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన మండల్‌రెడ్డి సతీష్ రెడ్డి గారు మీ భార్య అయిన షేక్ రజియా (ప్రతివాది) గారిపై ఇంటి తాకట్టు రిజిస్టర్ దస్తావేజు ద్వారా తనకు రావలసిన బాకీ వసూలుకై పై దావా వేయగా, ఆమె చనిపోయినందున మిమ్ములను దావాలో ప్రతివాదిగా చేర్చమని అందులకై చట్టపరంగా దాఖలు చేయాల్సిని పిటీషన్లు దాఖలు చేసి మీకు పలుమార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను మీకు అందుట లేదు.

పై దావాలో వేసిన ఐ.ఏ.నెం. 738/2023, ఐ.ఏ.నెం. 739/2023 మరియు ఐ.ఏ.నెం. 740/2023 నెంబర్లు గల పిటీషన్లను మీ హాజరుకై తేది.15-04-2024నకు వాయిదా వేసినారు. కావున మీరు తేది.15-04-2024 ఉదయం 10:30 ని॥లకు స్వయంగా కానీ, వకీలు గారి ద్వారా కానీ పైన తెలిపిన కోర్టు వారి ముందు హాజరు కావలయును. లేనిచో కోర్టు వారు చట్టపరంగా తదుపరి ఆదేశములు జారీచేయగలరు.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
తడకమళ్ల వేణుగోపాల్‌రావు
రాంపాక ఉప్పలయ్య
అడ్వకేట్స్, సూర్యాపేట
సెల్ నెం. 9542264336

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య, మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్ లు కోరారు.సోమవారం స్థానిక వ్యవసాయం మార్కెట్ యార్డ్ తో పాటు తిరుమలరాయిని గూడెం, అడ్లూర్, మాధారం, ఊట్కూర్ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడుతూ శుభ్ర పరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్, బ్యాంక్‌అకౌంట్ జీరాక్స్‌లు మొబైల్ నెంబర్‌ను కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో నిమ్మల ఆంజనేయులు, ఏఈ ఓ శ్రవణ్ కుమార్ రెడ్డి, తాల్లూరి మురళి, సిబ్బంది యారాల పద్మ, కేంద్రం ఇంచార్జ్ కర్నాటి శంకర్, చిలుకూరి సుమన్, హమాలీ సంఘం అధ్యక్షులు బట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు శేఖర్, కార్యదర్శి నిమ్మల యాదయ్య పాల్గొన్నారు. ఐకేపి ఆధ్వర్యంలో భైరవునిబండ, గురజాల, రామాంజపురం గ్రామాల్లో ఎపిఎం జానకి ప్రారంభించారు.

కొండమల్లేపల్లి :రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి వెంకన్న , సివిల్ సప్లై అధికారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెండ్లిపాకల, చిన్న అడిచర్లపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడుతూ రైతులు దళారులకు, మిల్లర్లకు తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా పండిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు 2203 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయల మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, సీఈవో పల్ల తిరుపతిరెడ్డి, సిబ్బంది పాపిరెడ్డి, ఆర్ మధు నాయక్ తదితర రైతులు పాల్గొన్నారు.

తాపీ కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమవారం శ్రీసోమేశ్వర తాపీ కళాకారుల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గుండెల కనకయ్య, ఉపాధ్యక్షులు మామిడాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా గుండె బాలరాజు ,కార్యదర్శి తలారి నవీన్, సహకార దర్శులు సాయబోయిన కృష్ణారి ,కర్రె కుమార్, కోశాధికారి మామిడాల బాబు, సలహాదారులు తలారి పాండు,గంధ మల్ల సంపత్, నిజావిభాగం సుధాకర్ ,బెదరబోయిన కరుణాకర్, మామిడాల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు గుండెల మల్లేష్, బొంకూరి వెంకటేష్, జంగయ్య, గిరి లని ఎన్నుకున్నారు.

గాలికుంటువ్యాధినివారణా టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీవీఏహెచ్ ఓ కుమారస్వామి అన్నారు.సోమవారం మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలేశారు.ఈ కార్యక్రమంలో ఏడీ వెంకన్న, మండల పశువైద్యాధికారి అసిఫా, వీఓ ప్రమీల, గోపాలమిత్రలు నాగెలిల శ్రావణ్‌కుమార్, లింగమూర్తి,రమేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గల ధాన్యం కొనుగోళ్లను పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరుతూ రైతులు రైతుసంఘం జిల్లా నాయకులు వజ్జె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును పీఏసీఎస్‌కు ఇవ్వకుండా మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.నిర్వహణలో లోపం ఏర్పడుతుందన్నారు.అనంతరం సంతకాలు సేకరించి తహసీల్దార్‌కు, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు దోరపల్లి వెంకన్న, రమావత్ భీముడు ,కర్నాటి మురళి,రమావత్ రాములు, మర్రి నర్సయ్య, సంపతి పున్నయ్య, అంకిరెడ్డి వెంకులు, మర్రి అంజయ్య పాల్గొన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టాలి

- ఆర్డీఓ శ్రీనివాసులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీఓశ్రీనివాసులు అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 6, 8వ వార్డులో కొనసాగుతున్న పైపులైన్ల పనులను పరిశీలించి మాట్లాడారు.రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటి నీటిసమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు.మంచినీటి సరఫరా పైపులైన్లు, చెడిపోయిన బోరింగ్‌లు, మోటర్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలన్నారు.అవసరమైతే వాటర్‌ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, ఏఈ స్వాతి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

' సోషల్ మీడియా పాత్ర ప్రముఖంగా ఉండాలి'

నవతెలంగాణ-నకిరేకల్

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించేందుకు సోషల్ మీడియా పాత్ర ప్రముఖంగా ఉండాలని భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు సోమవారం హైదరాబాదులో భువనగిరి పార్లమెంటు పరిధిలోని సోషల్ మీడియా నియోజకవర్గ మండల కోఆర్డినేటర్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో సోషల్ మీడియా పాత్ర అమోఘమని కొనియాడారు .ఈ సమావేశంలో సోషల్ మీడియా స్టేట్ కో ఆర్డినేటర్ పెట్టెం నవీన్ , నకిరేకల్ నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నీలకంఠ రాజు, కో ఆర్డినేటర్ సాయినాథ్ , నకిరేకల్ కో ఆర్డినేటర్ అబ్దుల్ మజీద్, నార్కట్ పల్లి మండల కో ఆర్డినేటర్ పులిజాల రవికుమార్, రామన్నపేట మండలం కో ఆర్డినేటర్ గణేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలకు వెళ్లిన నాయకులు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో నలగొండ పార్లమెంటరీ పార్టీ సన్నాహక సమావేశానికి పెద్దవూర మండలం లోని బీఆర్ఎస్ నాయకులు సోమవారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆ పార్టీ అధ్యక్షులు రవీందర్ కుమార్ నాయక్,నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామ చందర్ నాయక్,పళ్ళ ప్రవీణ్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్,జిల్లా నాయకులు రమావత్ శ్రీకర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్, యూత్ అధ్యక్షులు మెండే సైదులు యాదవ్, మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని నేమిల గ్రామంలో బొనగిరి వంశి కూతురు పాప బొనగిరి సాహస్ర అనారోగ్యంతో మృతి చెందగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు, వారి కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ గణేష్ ఉత్సవ కమీటీ సభ్యులందరూ కలిసి సోమవారం కమిటీ సభ్యుడు అయిన బొనగిరి వంశి కి రూ.15వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ గణేష్ ఉత్సవ కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

నాగభూషణంకు ఘన నివాళి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట గ్రామానికి చెందిన ఎస్‌వి గ్రూప్ బిల్డర్స్ పూల్లూరి ఉపేందర్ తండ్రి పూల్లూరి నాగభూషణం ప్రదమ వర్ధంతి హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. పలువురు నివాళులర్పించారు. అనంతరం ఆయన్ను సన్మానించారు.

గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ కోరారు. మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ , డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ,జిల్లా నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకురాలు రజిత పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నియోజకవర్గ స్థాయిలో పలు తీర్మానాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఆలేరు పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పలుతీర్మానాలు చదివి వినిపించారు. మే 13వ తేదీన జరుగు ఎన్నిక గురించి మాట్లాడారు. ముందుగా గ్రామ శాఖల జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ కమిటీల ఆధ్వర్యంలో గడపగడప తిరిగి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ఓటర్లను కలవాలని సూచించారు. కళాకారుల కమిటీ ఏర్పాటు చేయాలని ,సోషల్ మీడియా బాధ్యులను ఏర్పాటు చేయాలని, ఈ మండలంలో కమిటీలను ఏర్పాటు చేసి చురుకుగా పని చేయాలని తీర్మానం చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు గౌడ్, మంగ నర్సింహులు, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, బోడభాగ్య, బోడ హనుమంతు ,మధ్యపోయిన ఉప్పలయ్య, సంగీరాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సరస్వతి విద్యామందిర్ వార్షికోత్సవం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ 40వ వార్షికోత్సవాన్ని ఆదివారం పురపాల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో సరస్వతి విద్యామందిర్ 41 వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నోముల గణేష్, ప్రైవేటు పాఠశాలల మండల పరిరక్షణ సమితి అధ్యక్షులు బండి యాదగిరి గంజి బసవలింగం, కుడికాల దశరథ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగడాల జలంధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి నోముల బసవ రెడ్డి పట్నం కృష్ణకుమార్ వనం వెంకటేశం మండల అధ్యక్షులు వంగూరి పాండు ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి కోశాధికారి ఎడ్ల తిరుమల్ రెడ్డి సోమవరపు లక్ష్మీనారాయణ హాజరయ్యారు. పాఠశాల చైర్మెన్ సింగన బోయిన సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నామిని భాస్కర్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కటికిరెడ్డి దామోదర్ రెడ్డి, దేవరకొండ దయాకర్, శ్రీహరి, లలి పాల్గొన్నారు.



రెండవ రోజూ నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రెండవ రోజు అయిన సోమవారం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మదర్ థెరిస్సా హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ కుమార్ మాట్లా డారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా అధ్యక్షుడు ఎండి శనూర్ బాబా,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీఇస్తియాక్ అహ్మద్,సయ్యద్ రఫీఖ్ అహ్మద్, ఎండీ కామ్రాన్ హుస్సేన్,ఎండీ సలీం ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ మొఖ్తార్, అహ్మద్, ఆదిల్ రాషేద్, షకీల్,సెయ్యాన్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కంబాల శివ లీలా రెడ్డి ఫౌండేషన్ సభ్యుడు, కనగల్ మండల కేంద్రానికి చెందిన ఎండి. అక్రమ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఫౌండేషన్ చైర్మెన్ శివ లీలా రెడ్డి సోమవారం నల్లగొండ ఆసుపత్రిలోని రోగులకు, సహాయకులకు అరటి పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీద అంజయ్య, ఆర్ఎంపి డాక్టర్లు సామాజిక సేవాకర్తలు దాసోజు కృష్ణమాచారి, బిక్షాల మహేష్ పాల్గొన్నారు.